# Prime Minister Narendra Modi holds telephone conversation with H.E. Mr. Pedro Sánchez, Prime Minister of Spain

February 15, 2023

---

# స్పెయిన్ ప్రధాని శ్రీ పెడ్రో సాంచెజ్ తో టెలిఫోన్ లో మాట్లాడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

ఫిబ్రవరి 15, 2023

స్పెయిన్ ప్రధాని శ్రీ పెడ్రో సాంచెజ్ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

నేత లు ఇరువురు పరస్పర హితం ముడిపడ్డ అనేక ద్వైపాక్షిక అంశాల ను గురించి మరియు అంతర్జాతీయ అంశాల ను గురించి చర్చించారు. ప్రస్తుతం అమలవుతున్నటువంటి ద్వైపాక్షిక కార్యక్రమాల ను వారు సమీక్షించారు. ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి ఆదాన ప్రదానం, రక్షణ రంగం లో, ఆర్థిక రంగం లో మరియు వాణిజ్య రంగం లో సహకారం పెరుగుతూ ఉండడం పట్ల వారు సంతృప్తి ని వ్యక్తం చేశారు. డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, జలవాయు సంబంధి కార్యాచరణ, స్వచ్ఛ శక్తి వైపున కు మళ్లడం మరియు నిలకడతనం తో కూడిన అభివృద్ధి వంటి అంశాల లో సహకరించుకోవాలని వారు వారి యొక్క సమ్మతి ని వ్యక్తం చేశారు.

భారతదేశం జి20 కి భారతదేశం అధ్యక్షత వహించే కాలం లో చేపట్టబోయే ప్రాధాన్య కార్యక్రమాల ను గురించి స్పెయిన్ ప్రధాని దృష్టి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీసుకు వచ్చారు. వీటిలో భాగం గా భారతదేశం ‘వసుధైవ కుటుంబకమ్’ (ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు) అనే సిద్ధాంతం ఆధారం గా ఏకాత్మ భావన ను ప్రోత్సహించడం కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. జి20 కి అధ్యక్ష బాధ్యతల ను స్వీకరించిన భారతదేశం తన హయాం లో అవలంబించే కార్యక్రమాల కు స్పెయిన్ ప్రధాని శ్రీ పెడ్రరో సాంచెజ్ పూర్తి సమర్థన ను వ్యక్త పరచారు.

నేత లు ఉభయులూ క్రమం తప్పక సంప్రదింపులు జరుపుకొంటూ ఉండడానికి అంగీకరించారు.

న్యూఢిల్లీ
ఫిబ్రవరి 15, 2023

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.